- అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం
- ఉదయం 7 నుంచి సాయంత్రం 5 దాకా పోలింగ్
- జిల్లా పరిధిలోని నాలుగు అసెంబ్లీ స్థానాల బరిలో 73 మంది అభ్యర్థులు
- 10,59,215 మంది ఓటర్ల చేతిలో భవితవ్యం
- విధుల్లో సుమారు 4,872 మంది సిబ్బంది
- మూడు వేల పోలీసు బలగాలతో భద్రతా ఏర్పాట్లు

# నేడే పోలింగ్

కరీంనగర్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): నేటి అంసెబ్లీ ఎన్నికలకు ఉమ్మడి జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశారు. 12 నియోజకవర్గాల్లో గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 దాకా పోలింగ్ జరగనున్నది. కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్, హుజూరాబాద్, మానకొండూర్, చొప్పదండి అసెంబ్లీ స్థానాలకు గురువారం ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో మొత్తం 1,338 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఇందుకు 2,541 బ్యాలెట్ యూనిట్లు, 1,671 కంట్రోల్ యూనిట్లు, 1,872 వీవీ ప్యాట్స్‌ను కేటాయించారు. అలాగే 1,218 మంది ప్రిసైడింగ్ అధికారులు, మరో 1,218 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, 2,436 మంది ఇతర ప్రిసైడింగ్ అధికారులను నియమించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒకరి చొప్పున 1,338 మంది బూత్ స్థాయి అధికారులను నియమించారు. 289 మంది సూక్ష్మపరిశీలకులను, 20 మంది నోడల్ అధికారులు, మరో 124 మంది సెక్టోరల్ అధికారులు విధులు నిర్వహించనున్నారు. అలాగే, ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేందుకు 1,200 మంది స్థానిక, 1,800 మంది సెంట్రల్ పోలీసు కలిపి 3 వేల మందితో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే విధులు ప్రతి నియోజకవర్గానికి ఒక రిటర్నింగ్ అధికారితోపాటు జిల్లాలోని 16 మంది తహసీల్దార్లు అదనపు రిటర్నింగ్ అధికారులుగా విధులు నిర్వహిస్తున్నారు. మొత్తంగా చూస్తే 4,872 మంది ఎన్నికల సిబ్బందికి అదనంగా 560 మంది చొప్పున 5,812 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. వీరు కాకుండా వెబ్ కాస్టింగ్ కోసం ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక వీడియో గ్రాఫర్ చొప్పున 1,338 మందిని నియమిస్తున్నారు. ప్రైవేట్ వాహనాల డ్రైవర్ల సేవలను వినియోగించుకుంటున్నారు. మొత్తంగా చూస్తే నాలుగు నియోజకవర్గాల్లో సిబ్బంది, పోలీసు ఫోర్స్ కలిపి 10 వేలకుపైగా ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు.

### కరీంనగర్‌లో..

కీలకమైన కరీంనగర నియోజకవర్గంలో 27 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. 3,55,054 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు 133 లొకేషన్లలో 390 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అన్ని కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. 975 బ్యాలెట్ యూనిట్లు, మరో 487 కంట్రోల్ యూనిట్లు, 546 వీవీ ప్యాట్స్‌ను కేటాయించారు. ఇక్కడ విధులు నిర్వహించేందుకు 429 మంది ప్రిసైడింగ్, 429 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్, మరో 858 ఇతర ప్రిసైడింగ్ అధికారులను నియమించారు. 33 సెక్టార్లను గుర్తించి 33 మంది సెక్టోరల్ అధికారులను నియమించారు.

**ఎన్నికల సిబ్బంది..**

| నియోజకవర్గం | పీఓ | ఏపీఓ | ఓపీఓ | మొత్తం |
|---|---|---|---|---|
| కరీంనగర్ | 429 | 429 | 858 | 1716 |
| చొప్పదండి | 196 | 196 | 392 | 784 |
| మానకొండూర్ | 238 | 238 | 476 | 952 |
| హుజూరాబాద్ | 264 | 264 | 528 | 1056 |
| హుస్నాబాద్ | 91 | 91 | 182 | 364 |
| మొత్తం | 1218 | 1218 | 2436 | 4872 |

### చొప్పదండిలో..

చొప్పదండి నియోజకవర్గంలో 14 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 2,32,990 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు 178 లొకేషన్లలో 327 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అన్ని కేంద్రాల్లో బీఎల్ఓలు విధులు నిర్వహిస్తున్నారు. 408 బ్యాలెట్ యూనిట్లు, మరో 408 కంట్రోల్ యూనిట్లు, 457 వీవీ ప్యాట్స్ కేటాయించారు. ఎన్నికల నిర్వహణకు 196 మంది పీఓలు, 196 మంది ఏపీఓలు, 392 మంది ఓపీఓలను నియమించారు. 32 సెక్టార్లను గుర్తించి 32 మంది సెక్టోరల్ అధికారులను నియమించారు.



హుజూరాబాద్‌టౌన్ : పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రంలో సిబ్బంది

**నియోజకవర్గాల వారీగా ఓటర్లు**

| నియోజకవర్గం | పురుషులు, | మహిళలు | టాన్స్‌జెండర్స్ |
|---|---|---|---|
| కరీంనగర్ | 177893 | 177117 | 44 |
| చొప్పదండి | 113050 | 119933 | 7 |
| మానకొండూర్ | 108846 | 112766 | 1 |
| హుజూరాబాద్ | 121809 | 127743 | 6 |
| మొత్తం | 521598 | 537559 | 58 |

### మానకొండూర్‌లో..

మానకొండూర్ నియోజకవర్గంలో 10 మంది అభ్యర్థులు పోటీ ఉండగా 2,21,613 మంది ఓటర్లు తమ ఓట్లు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ నియోజవర్గంలో 171 లొకేషన్లలో 316 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అన్ని కేంద్రాల్లో బీఎల్ఓలు విధులు నిర్వహిస్తున్నారు. 395 బ్యాలెట్ యూనిట్లు, మరో 395 కంట్రోల్ యూనిట్లు, 442 వీవీ ప్యాట్స్‌ను కేటాయించారు. ఎన్నికల విధులు నిర్వహించేందుకు 238 మంది పీఓలు, మరో 238 మంది ఏపీఓలు, 476 మంది ఓపీఓలను నియమించారు. 29 సెక్టార్లను గుర్తించి 29 మంది సెక్టోరల్ అధికారులను నియమించారు.



కరీంనగర్‌రూరల్ : నగునూర్‌లోని పోలింగ్ బూత్‌లో పూర్తయిన ఏర్పాట్లు

### హుజూరాబాద్‌లో..

హుజూరాబాద్ నియోజకవర్గంలో 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 2,49,558 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ నియోజకవర్గంలో 169 లొకేషన్లలో 305 పోలింగ్ కేంద్రాలు ఉర్పాటు చేశారు. అన్ని కేంద్రాల్లో బీఎల్ఓలు విధులు నిర్వహిస్తున్నారు. 763 బ్యాలెట్ యూనిట్లు, మరో 381 కంట్రోల్ యూనిట్లు, 427 వీవీ ప్యాట్స్‌ను ఈ నియోజకవర్గానికి కేటాయించారు. ఎన్నికలు నిర్వహించేందుకు 264 మంది పీఓలు, మరో 264 మంది ఏపీఓలు, 528 మంది ఓపీఓలను నియమించారు. 30 సెక్టార్లను గుర్తించి 30 మంది సెక్టోరల్ అధికానులను నియమించారు. బందోబస్తు కోసం 471 మంది పోలీసులు అవసరమని అధికారులు భావిస్తున్నారు.

### 3 వేల మందితో పోలీసుల పహారా

జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో 3 వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎక్కడ ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా 350 మొబైల్ వాహనాలకు కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా ఈ వాహనాలకు ఉన్న కెమెరాలు కంట్రోల్ రూంకు సమాచారం అందించడమే కాకుండా దృశ్య రూపంలో చూపించే ఏర్పాట్లు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రం వద్ద ముగ్గురు లోకల్ పోలీసులు, ఐదుగురు సెంట్రల్ ఫోర్స్ పహారా ఉంటుంది. సమస్యాత్మకమైన 289 పోలింగ్ కేంద్రాల్లో అదనంగా పోలీసు బలగాలను మోహరిస్తున్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో 144 సెక్షన్ విధిస్తున్నారు. ఈ నేపథ్యంలో నలుగురికి మించి గుమిగూడి ఉంటే కేసు నమోదు చేసే అవకాశాలున్నాయి. పార్టీల కార్యకర్తలు, నాయకులు కండువాలతో ప్రచారం చేయరాదని పోలీసు అధికారులు చెబుతున్నారు.

### 55 రోజుల్లో మొత్రం ప్రక్రియ

అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబర్ 9న షెడ్యూల్ ఇచ్చారు. నవంబర్ 3న నోటిఫికేషన్ జారీ చేశారు. ఆ వెంటే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై, 10న ముగిసింది. 13న స్రుట్ని, 15న ఉపసంహరణ ప్రక్రియ సాగింది. మంగళవారం సాయంత్రం ఐదు గంటలతో ప్రచారానికి తెరపడింది. నేడు పోలింగ్ కాగా, మరో మూడు రోజుల్లో అంటే.. వచ్చే నెల3న కౌటింగ్ జరగనున్నది. మొత్తంగా ఎన్నికల ప్రక్రియ 55 రోజుల్లో ముగుస్తున్నది.

**పోలింగ్ స్టేషన్లు..**

| నియోజకవర్గం | లొకేషన్ | కేంద్రాలు | సమస్యాత్మకం |
|---|---|---|---|
| కరీంనగర్ | 133 | 390 | 69 |
| చొప్పదండి | 178 | 327 | 64 |
| మానకొండూర్ | 171 | 316 | 79 |
| హుజూరాబాద్ | 169 | 305 | 77 |
| మొత్తం | 651 | 1338 | 289 |

**సామగ్రి వివరాలు..**

| నియోజకవర్గం | బీయూలు | సీయూలు | వీవీ ప్యాట్స్ |
|---|---|---|---|
| కరీంనగర్ | 975 | 487 | 546 |
| చొప్పదండి | 408 | 408 | 457 |
| మానకొండూర్ | 395 | 395 | 442 |
| హుజూరాబాద్ | 763 | 381 | 427 |
| మొత్తం | 2541 | 1671 | 1872 |

# వృద్ధులు, దివ్యాంగులకు సేవలందించాలి

**జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి**

కలెక్టరేట్, నవంబర్ 29: పోలింగ్ కేంద్రాల్లో ఓటేసేందుకు వచ్చే వయోవృద్ధులు, దివ్యాంగులకు అవసరమైన సేవలు అందించాలని, జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి ఆదేశించారు. పోలింగ్ రోజున కల్పించాల్సిన సేవలపై బుధవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చే వృద్ధులు, దివ్యాంగులకు సాయంగా ఉండేందుకు ప్రతి కేంద్రంలో ఒక ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్‌ను సహాయక్‌గా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. 743 మంది వలంటీర్లను నియమించగా, అందులో 488 మంది ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు, 247 మంది అంగన్‌వాడీ ఆయాలను 651 పోలింగ్ లొకేషన్లలో సేవలందించేలా విధులు కేటాయించినట్లు చెప్పారు. దివ్యాంగులు, వృద్ధుల కోసం ఉచిత రవాణా సదుపాయాన్ని కల్పించినట్లు, వాహనాల ద్వారా పోలింగ్ కేంద్రాలకు చేరుకునే దివ్యాంగులను ప్రత్యేక క్యూలో వీల్‌చెయిర్ ద్వారా పోలింగ్ కేంద్రంలోనికి తీసుకెళ్ళాలని సూచించారు. కేంద్రాల్లో అన్ని సౌకర్యాలను చూసుకోవాలని, బీఎల్‌వోలు, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు సహకరించాలన్నారు. సామాజిక సేవలో భాగంగా పోలింగ్ రోజు వృద్ధులు, వికలాంగులకు సేవలందించేందుకు ముందుకు వచ్చిన ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లను ఆమె అభినందించారు. అనంతరం వారికి టీషర్టులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీడబ్ల్యువో సరస్వతి, అడిషనల్ డీఆర్డీవో సంధ్యారాణి, ఎగ్జిక్యూటివ్ అధికారి రాజేశ్వరి, సీడీపీవోలు ఉమారాణి, అరవింద, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి పూజ, తదితరులు పాల్గొన్నారు.




ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు టీషర్టులు పంపిణీ చేస్తున్న జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

CHANGE OF NAME

★ I, SAYADA NAZIA BADAR, W/o. Mohammed Abdul Salam, R/o. 6-6-363, Saheth Nagar, Karimnagar, TS. Changed My Name as SAYYADA NAZIA BADAR, W/o. Mohammed Abdul Salam.
NT-313031

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

